# 10 ఎకరాల భూమి కబ్జా

- దుండిగల్ మండలం గాగిల్లాపూర్‌లో 10 ఎకరాల భూమి కబ్జాకు సహకరించిన ఎమ్మార్వోను వెంటనే సస్పెండ్ చేయాలి
- గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శరత్ నాయక్
- ప్రజావాణిలో గాగిల్లాపూర్ కబ్జాకు గురైన 10 ఎకరాల భూమిని కాపాడాలని కలెక్టర్ ముందు, నిరసన అనంతరం వినతిపత్రం అందజేశారు
- గాగిల్లాపూర్‌లో సర్వే నెంబర్ 204,213లో ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ వెంచర్‌లో 10ఎకరాల ప్రభుత్వం భూమి కబ్జా






**కుత్బుల్లాపూర్ - జనవరి 20:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా దుండిగల్ మండల పరిధి గాగిల్లాపూర్ సర్వేనెంబర్ 204 , 213 లో ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ వెంచర్ వారు పది ఎకరాల స్థలం కబ్జా చేసి విల్లాలు నిర్మించారని తెలంగాణ రాష్ట్ర గిరిజన శక్తి కమిటీ ఈ రోజు మేడ్చల్ జిల్లా కార్యాలయం ప్రజావాణిలో నిరసన ధర్నా చేస్తూ ఫిర్యాదు చేశారు.ఒక సంవత్సరం క్రితం దుండిగల్ ఎమ్మార్వోకి పది ఎకరాల కబ్జాకు సంబంధించి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని 10 ఎకరాలలో ఎలాంటి కట్టడాలు లేవని తప్పుడు నివేదిక ఇచ్చారని వారు ఆరోపించారు.10 ఎకరాల ప్రభుత్వ స్థలం కబ్జా కి సహకరించిన దుండిగల్ ఎమ్మార్వో పై విచారణ జరిపించి సస్పెండ్ చేయవలసిందిగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శరత్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుభేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రాజెక్టులకు ఆర్థిక సాయం, అనుమతులు ఇప్పించండి

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి



**హైదరాబాద్, జనవరి 20, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం, అనుమతులు ఇప్పించేందుకు సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. సోమవారం ఒడిస్సా రాష్ట్రం కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సమావేశంలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టుల ఆర్థిక అంచనాలు, అనుమతులతో కూడిన లేఖను కిషన్ రెడ్డికి కోణార్క్ లో డిప్యూటీ సీఎం అందజేశారు.

తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన అభివృద్ధి ప్రాజెక్టులను మీ పరిశీలనకు, అవసరమైన చర్యలు తీసుకోవడానికి మీకు తెలియజేయాలని కోరుకుంటున్నానని ఆలేఖలో డిప్యూటీ సీఎం కోరారు.

**1. ప్రాంతీయ రింగ్ రోడ్**

2016లో కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ (%వీశీ=ుఎ%) ఈ ప్రాజెక్టును "సూత్రప్రాయంగా" ఆమోదించింది. 2022 జూలై 3న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు విజయ సంకల్ప సభలో 350 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్ నిర్మాణాన్ని ప్రస్తావించారు.

ప్రాజెక్టు వ్యయం: ?34,367.62 కోట్లు

**వివరాలు:** ఉత్తర మరియు దక్షిణ కారిడార్లకు కేంద్రం ఆర్థిక ఆమోదం ఇప్పటికీ ఇవ్వలేదు. భూమి సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 50% ఖర్చును భరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

**2. రేడియల్ రోడ్ అభివృద్ధి :**

హైదరాబాద్ మెట్రో కారిడార్‌లోని 10 కొత్త గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ల అభివృద్ధి ద్వారా నగర విస్తరణకు ప్రణాళిక రూపొందించారు.

ప్రాజెక్టు వ్యయం: ?45,000 కోట్లు

**3. మెట్రో రైల్ ఫేజ్-2**

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు సంబంధించి మొత్తం 76.4 కి.మీ మేర కొత్త కారిడార్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించాము.

ప్రాజెక్టు వ్యయం: ?24,269 కోట్లు

**4. మూసీ నది తీరాభివృద్ధి**

మూసీ నదికి పునరుజ్జీవన ప్రాజెక్టు, బాపు ఘాట్ వద్ద గాంధీ సరోవర్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు.

ప్రాజెక్టు వ్యయం: ?14,100 కోట్లు

**5. గోదావరి-మూసీ నదుల అనుసంధానం:**

గోదావరి నుంచి 5 టీఎంసీ నీటిని మళ్లించి మూసీ నదిని శుద్ధి చేయడం.

ప్రాజెక్టు వ్యయం: ?7,440 కోట్లు

**6. హైదరాబాద్ నగరానికి సీజంపి**

హైదరాబాద్ నగరానికి 7,444 కి.మీ పొడవునా సీవరేజ్ మాస్టర్ ప్లాన్ రూపొందించబడింది.

ప్రాజెక్టు వ్యయం: ?17,212.69 కోట్లు

**7. వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రణాళిక:**

రాష్ట్రంలోని రెండో అతిపెద్ద నగరం వరంగల్ కోసం సమగ్ర డ్రైనేజీ ప్రణాళిక.

ప్రాజెక్టు వ్యయం: ?4,170 కోట్లు




నవభూమి
తెలంగాణ
అనుబంధం
21 జనవరి,2025 మంగళవారం పేజీలు:5
www.epaper.navabhoomi.in


## తెలంగాణ రాష్ట్రం ఖనిజ నిక్షేపాలతో

# సమృద్ధిగా ఉంది





**హైదరాబాద్, జనవరి 20, నవభూమి ప్రతినిధి-** 2014లో 1,958 కోట్లు ఉన్న ఆదాయం 2023-24 నాటికి 5,440 కోట్లకు ఖనిజ ఆదాయం పెరిగింది 32 పెద్ద లైమ్ స్టోన్, మాంగనీసు ఖనిజ బ్లాక్ ల వేలానికి కార్యాచరణ 3వ జాతీయ ఖనిజ మంత్రుల సమావేశం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్ తెలంగాణ రాష్ట్రం లై మ్ స్టోన్, ఐరన్ ఓర్, మాంగనీసు, క్వార్డజ్, గ్రానైట్, రోడ్డు మెటల్, డోలమైట్ తదితర పెద్ద, చిన్న ఖనిజ నిక్షేపాలతో సమృద్ధిగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఒడిస్సా రాష్ట్రంలోని కోణార్క్ కేంద్రంగా జరుగుతున్న మూడవ జాతీయ ఖనిజ మంత్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 2014లో ఖనిజ ఆదాయం 1,958 కోట్ల రూపాయలు ఉండగా 2023 -24 నాటికి 5,540 కోట్లకు ఆదాయం పెరిగిందని తెలిపారు. 2024-25 మరియు 2025- 26 సంవత్సరాల్లో లైమ్మ్ స్టోన్, మాంగనీస్ వంటి 32 పెద్ద ఖనిజా బ్లాకులను వేలం వేయాలన్న కార్యాచరణ ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం సమావేశంలో వివరించారు. ఈ 3వ జాతీయ ఖనిజ మంత్రుల సమావేశం వంటి మహత్తర సమావేశంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నాను. సమావేశాన్ని నిర్వహించినందుకు గాను గౌరవనీయ కేంద్ర గనులు మరియు భూగర్భ శాఖ మంత్రిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశంలో ఖనిజ రంగం అనేది ఎంతో ప్రత్యేకమైనది, ఎందుకంటే ఇది అనేక అవకాశాలను మన ముంగిట్లోకి తెస్తుంది అన్నారు. ఖనిజాలు అనేవి విలువైన ప్రకృతిసంపదలు. అవి ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ముడిసరుకుగా ఉంటాయి, ఖనిజాల అన్వేషణ, అకర్షణ, నిర్వహణ అనేవి జాతీయ మరియు రాష్ట్ర లక్ష్యాల ప్రకారం ఉండాలి అని అభిప్రాయపడ్డారు. ఖనిజాలు ఆర్థిక అభివృద్ధి యొక్క సమగ్ర వ్యూహంలో భాగస్వామ్యంగా ఉండి, దేశీయ పరిశ్రమను ప్రోత్సహించేందుకు మరియు దిగుమతి పై ఆధారాన్ని తగ్గించేందుకు దోహదపడాలి అని తెలిపారు. ఆచార్య కౌటిల్యుడు, క్రీస్తు పూర్వం 4వ శతాబ్దంలో, తన అర్థశాస్త్రంలో, "ఖనిజ సంపదలు దేశం యొక్క శక్తి మరియు శౌర్యాన్ని సూచిస్తాయి" అని పేర్కొన్న విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. ఖనిజాలు అనేవి మన రోజువారీ జీవితంలో ప్రధాన అవసరమైన ముడిసరుకులుగా ఉండి, ఆర్థిక, సామాజిక మరియు సాంకేతిక అభివృద్ధికి కీలకమైనవిగా నిలుస్తాయి అన్నారు. రాష్ట్రంలో మొత్తం 2,552 మైనింగ్ ఖనిజ గనుల లీజులు ఉన్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో నదితీరంలోని మట్టి/మెట్ట ఖనిజాల కోసం ప్రత్యేకమైన విధానాన్ని రూపొందించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ పర్యావరణ మరియు ఇతర నియమ నిబంధనలకు అనుగుణంగా అనుమతి తీసుకుని ఇసుకను తవ్వడం, ప్రజలకు పారదర్శకంగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం ద్వారా తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. 2024లో సూర్యాపేట జిల్లాలో 2 లైమ్‌స్టోన్ బ్లాక్‌లను వేలం వేసి విజయవంతమైన బిడ్డర్లకు పత్రాలను జారీ చేసినట్టు తెలిపారు.చిన్న ఖనిజాల లీజుల మంజూరు విషయంలో, అవసరమైన అనుమతులతో కూడిన బ్లాక్‌ల వేలం విధానాన్ని రాష్ట్రం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఖనిజ వనరుల ఆడిట్ కోసం సర్వే సర్వే పూర్తయ్యాయి అన్నారు.

వినియోగం:

1. ద్వారా ఆన్‌లైన్ మినరల్ ఈ-పేమెంట్ మరియు ఈ-పర్మిట్ వ్యవస్థ గత 10 సంవత్సరాల నుంచి అమలు అవుతోందని వివరించారు.
2. ఖనిజ రవాణా కోసం డీలర్ల ద్వారా ఆన్‌లైన్ ట్రాన్సిట్ పాస్‌లను జెనరేట్ చేయడం 9 సంవత్సరాలుగా అమలు చేస్తున్నామన్నారు.
3. ప్రభుత్వం నిర్మాణ పనుల్లో ఉపయోగించే రోడ్ మెటల్ వంటి ఖనిజాల కోసం జీరో పర్మిట్ విధానం గత సంవత్సరం నుంచి అమలు జరుగుతున్నట్టు తెలిపారు.
4. అపిల్ అప్లికేషన్లను ఆన్‌లైన్‌లో ప్రాసెస్ చేయడం మరియు త్వరితంగా పరిష్కరించడం కూడా గత సంవత్సరం నుంచే అమలు చేస్తున్నామని తెలిపారు.
5. మొబైల్ యాప్ ద్వారా ఫీల్డ్ ఆఫీసర్లు ఖనిజ రవాణా వాహనాలను చెక్ చేసే సౌలభ్యం ఉందని వివరించారు.

(జిల్లా ఖనిజ ఫౌండేషన్): 2015 నుండి ఇప్పటివరకు రూ. 5,537 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ నిధిని ప్రభుత్వ పాఠశాలలతో పాటు పలు ప్రాధాన్యతా రంగాల్లో వినియోగిస్తున్నామని అన్నారు. ఈ సమావేశం ఖనిజ సంపదల అన్వేషణ, వినియోగం, అభివృద్ధి, ఖనిజ రంగంలో దేశ వ్యాప్తంగా ప్రగతి సాధించడంలో కీలకంగా ఉంటుందని భావిస్తున్నట్టు తెలిపారు.

## జ్యోతి వికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా మహాసభ





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి జనవరి 20 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలో మహిళ మహాసభ కార్యక్రమంలో భాగంగా జ్యోతి వికాస సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళ మహా సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సుమ హాస్పిటల్ డాక్టర్ ఎస్ ఆర్ లిమా మాట్లాడుతూ. అనాధ పిల్లల జన్మదిన వేడుకలను జరిపారు. ప్రతి ఏడాది చదువులో గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించిన 17 మంది విద్యార్థినిలను ఎంపిక చేసి 50 వేల రూపాయలను పురస్కారంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎమ్మి, సునీత, రాజేశ్వరి, వసంత, శిరీష, జ్యోతి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అడవిలో విద్యుత్ తీగలు అమర్చితే చట్టపరమైన చర్యలు-ఎస్సై కే. శ్వేత

### ఇద్దరు అనుమానితుల బైండోవర్




**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి జనవరి20 (నవభూమి):** భీమారం అడవి ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చితే చట్టపరమైన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై కే.శ్వేత అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ... అటవీశాఖ అధికారుల ఫిర్యాదు మేరకు అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చిన నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు అనుమానితులు చెవుల రవి,ఎర్రమళ్ళ వెంకటేష్ ల ను సోమవారం తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు వారు తెలిపారు. ఎవరైనా అడవి జంతువులను హతమర్చే ఉద్దేశంతో విద్యుత్ తీగలు అమర్చినట్లు అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వారు హెచ్చరించారు.

## భీమారం ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

- ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీకాంత్‌ని ఘనంగా సన్మానించిన సభ్యులు







**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి జనవరి 20 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం ప్రజా శంఖారావం నూతన క్యాలెండర్ (2025) ను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకమని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తాయని అన్నారు. పత్రికలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పని చేస్తాయన్నారు. పత్రికలు ప్రజల పక్షం ఉంటూ ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకై పత్రికలు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు పోగుల మల్లేష్, ఉపాధ్యక్షుడు కాసిపేట రవి, కోశాధికారి నంది శివకుమార్, జనరల్ సెక్రెటరీ గొల్లపల్లి మహేష్, జాయింట్ సెక్రెటరీ నూతి నాగరాజు, కార్యవర్గ సభ్యులు మంత్రి గజానంద్, నాంపల్లి చంద్రశేఖర్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

- మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి జనవరి 20 (నవభూమి):** రాయపర్తి మండలంలోని ఎక్యా తండా గ్రామంలో దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ధరావత్ గోపి అనే వ్యక్తి కరెంట్ షాక్ వల్ల ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు సంఘటన స్థలానికి చేరుకుని గోపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోపి మృతితో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం తక్షన ఆర్థిక సహాయం అందజేశారు.. వారి బాధను పంచుకుంటూ, ఎలాంటి సహాయం అవసరమైనా అందజేయడానికి తనవంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలతో మాట్లాడి, కరెంట్ ప్రమాదాలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకొని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే గారి వెంట.. స్థానిక మండల నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు, ఉన్నారు

## శాలివాహన పవర్ ప్లాంట్ గేటు ఎదుట కార్మికుల రిలే నిరాహారదీక్ష



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని పవర్ ప్లాంట్ గేటు ఎదుట సోమవారం కార్మికులు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు.అనంతరం శాలివాహన పవర్ ప్లాంట్ స్టాప్ అండ్ వర్కర్స్ కార్మిక సంఘం నాయకులు మాట్లాడారు.శాలివాహన పవర్ ప్లాంట్ మూసివేసి గత 26 నెలలు గడుస్తున్న యాజమాన్యం కార్మికుల రావాల్సిన బెనిఫీట్స్ చెల్లించడంలేదని మండిపడ్డారు.తమకు రావలసిన బకాయిలు చెల్లించే వరకు కంపెనీకి సంబంధించిన భూములను ఎవరు కొనవద్దని రియల్ ఎస్టేట్ వ్యాపారులను కోరారు.పవర్ ప్లాంట్ యజమాని స్పందించి ఈనెల చివరి వరకు కార్మికులకు రావాల్సినవి చెల్లించాలని,లేని పక్షంలో కంపెనీకి సంబంధించిన భూములలో గుడిసెలు వేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు కుంటాల శంకర్, ప్రధాన కార్యదర్శి నిమ్మరాజుల సత్యం, ఉపాధ్యక్షులు సగ్గుర్తి ఆనందరావు, కోశాధికారి పెంట సత్యం,వూడెం రవిశంకర్, ఆసరి రాజయ్య, సిరిపురం తిరుపతి, కాయితి బుచ్చయ్య, మానెం శ్రీశైలం,అరికిల్ల శ్రీనివాస్,మైదం సత్యనారాయణ, గెల్లు ఎల్లయ్య, కార్మికులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎలక్షన్‌లో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో పోటీ

**జన్నారం, నవభూమి :-** మండలంలోని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కమిటీలు 15 కు పైగా ఉండగా అందులో 10కి పైగా కమిటీలు చాలా వరకు గ్రామాలలో సామాజిక సేవ, గ్రామ అభివృద్ధిలో చురుకుగా పనిచేస్తున్నాయి. ఆపదలో ఉన్న కార్మికుల కుటుంబాలను ఆదుకుంటూ గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో, రిజర్వేషన్లు అనుకూలిస్తే గల్ఫ్ కార్మికుల సమితి తరఫున సభ్యుల సర్పంచ్‌గా పోటీ చేయడం గురించి ఆశావాహులు కమిటీల ముఖ్య నాయకులతో చర్చలు జరుపుతున్నారు. గల్ఫ్ కార్మికులు గ్రామాల్లో పెద్ద సామాజిక వర్గాన్ని కలిగి ఉండటంతో, వారికి సమర్థ నాయకత్వం ద్వారా మరింత మద్దతు లభించవచ్చని %ు+ఔఔజ% జన్నారం మండల అధ్యక్షులు పాలజీ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ దుమ్మల ఎల్లయ్య అన్నారు. రిజర్వేషన్లు అనుకూలించితే సర్పంచ్ బరిలో ఉండాలని ఒకవేళ అనుకూలించకపోతే గల్ఫ్ కార్మికులకు న్యాయం, సామాజిక సేవ, గ్రామ అభివృద్ధి, అంశాలను దృష్టిలో ఉంచుకొని మంచి నాయకునికి మద్దతు పలికి గల్ఫ్ కార్మికుల కుటుంబీకుల ఓట్లతో గెలిపించుకొని గ్రామపంచాయతీ కార్యవర్గంలో కీలక పాత్ర గల్ఫ్ కార్మికులు పోషించాలని అన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో రాజకీయ నాయకులు గల్ఫ్ కమిటీలతో మద్దతు కొరకు చర్చలు జరుపుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని అన్నారు. మద్దతు విషయంలో చాలా జాగ్రత్త వహించాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగద్దని వారు కోరారు.




# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉమ్మడి జిల్లాలో రథయాత్ర ప్రారంభం



**చేగుంట జనవరి 21 నవభూమి-** మెదక్ జిల్లాలో చేగుంట మండల్ బోనాల కొండాపూర్ గ్రామంలో రిజర్వేషన్ పోరాట సమితి కళాకారుల రథయాత్ర ప్రారంభం అయింది ఇందులో పాల్గొన్నవారు మాదిగల ఐక్యత కోసం ఈనెల 25 వరకు జరిగే రథయాత్ర పాల్గొంటూ ప్రతి ఒక్క గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు పాదయాత్రలో పాల్గొని ఫిబ్రవరి 7న జరిగే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరు పాల్గొని లక్ష గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉరువున్న చాటింపు కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో మాసాపేట యాదగిరి మాదిగ జాతీయ నాయకులు మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ కుశనగల మురళి మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు మద్దూరు కృష్ణ మాదిగ రాష్ట్ర నాయకులు కొలుపుల రామస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు లీల రాములు మాదిగ మండల ఉపాధ్యక్షులు కాజపూర్ వెంకన్న మాదిగ ప్రధాన కార్యదర్శి మండల్ సుంచు బాబు మాదిగ మండల కార్యదర్శి కోన్మండ శంకర్ మాదిగ మండల సలహాదారులు కళాకారుల బృంద నాయకులు అల్లిపూర్ రమేష్ మాదిగ జిల్లా కళామండలి అధ్యక్షులు ఇతరులు పాల్గొన్నారు

# గిరిజనుల అభివృద్ధి ధ్యేయం



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనుల హక్కుల కోసం వారి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, లంబాడి ప్రజల జాతి ఐక్యమత్యం, అభివృద్ధి కోసమే లంబాడీల ఐక్యవేదిక (లైవ్) నిరంతరం కృషి చేస్తుందని నూతనంగా ఎన్నికైన లైవ్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి భరత్ చౌహన్ అభిప్రాయపడ్డారు. సోమవారం తన అపాయింట్మెంట్ లెటర్ ను మీడియాకు విడుదల చేస్తూ మాట్లాడారు. ఇప్పటికీ అనేక ప్రాంతాలలో లంబాడి ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, జాతి ఉనికి కోసం, రాజకీయ హక్కుల కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. లైవ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ నాయకత్వంలో ప్రతి జిల్లాలో, ప్రతి మండలాల్లో, ప్రతి నియోజకవర్గాలలో లైవ్ విభాగాలు ఎన్నిక కావడం జరుగుతుందని, తన ఆధ్వర్యంలో కూడా లైవ్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనకి అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ తదితరులకు భరత్ చౌహన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తమ ఆధ్వర్యంలో లంబాడీ యువతను మేల్కొలిపి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# అర్హులైన వారికే సంక్షేమ పథకాలు

## దళారులను నమ్మి మోసపోకండి

## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెం జనవరి 20 నవభూమి ప్రతినిధి:** అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని లబ్ధిదారులెవరు కూడ మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజాప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ఇంకొన్ని పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని నాగా సీతారాములు హామీ ఇచ్చారు. ఇప్పటికే జరిగిన ఇందిరమ్మ కమిటీల సర్వే ఆధారంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయించడం జరుగుతుందని, 21 నుండి 24 వరకు జరిగే వార్డు సభలో ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు..

# ఉపాధ్యాయులపై దాడులు, నైతిక పతనానికి సంకేతం: టిపిటిఎఫ్

- దాడికి పాల్పడిన దుండగులను చట్టప్రకారం వెంటనే శిక్షించాలి
- టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ అధ్యక్షులు ఘనపురం బిక్షపతి
- ప్రధానోపాధ్యాయునిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- ఉపాధ్యాయులపై దాడి సమాజంలో విలువల పతనానికి నిదర్శనం
- రాచకొండ ఉపేందర్, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి





**మహబూబాబాద్ జనవరి 20, నవభూమి:** ఉపాధ్యాయులపై అకారణంగా జరుగుతున్న దాడులు సమాజంలో విలువల పతనానికి నిదర్శనమని టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములు పై జరిగిన దాడికి మధ్యాహ్న భోజన సమయంలో బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర క్రియాశీలకమైనదని, నేటి సమాజంలో విలువలు నానాటికి దిగజారిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో ఉపాధ్యాయులపై దాడి చేయడం వల్ల విద్యార్థుల ముందు ఉపాధ్యాయులకు విలువ లేకుండా పోతుందని వారు చెప్పే మాటలు విద్యార్థులు పట్టించుకోరని, దీనివల్ల అంతిమంగా విద్యార్థులు నష్టపోతారని సమాజంలో నైతిక విలువలు ఇంకా దిగజారిపోతాయని అన్నారు. ఏ ఉపాధ్యాయుడు విద్యార్థులను కావాలని దండించడం గాని, దూషించడం కానీ చేరని వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి కొన్నిసార్లు మందలిస్తారని తప్పు చేసినప్పుడు కూడా ఏమి పట్టించుకోకపోతే విద్యార్థుల్లో క్రమశిక్షణ ఎలా పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా దాడులు చేయడం వల్ల ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడానికి కృషి చేస్తారని ప్రశ్నించారు. డిసెంబర్ 21న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కంబలి రాములు పై మతోన్మాద వ్యక్తులు కావాలని చేసిన దాడిని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని, దాడికి పాల్పడిన దుండగులపై చట్టపరంగా కేసులు పెట్టి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ బద్రు, పి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, జి పవన్ రాజ్, బి శ్రీదేవి, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్, గిద్దే శృతి పాల్గొన్నారు.

**జడ్పిహెచ్ఎస్ కంకరబోడు పాఠశాలలో**

% రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ గ్రామ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కంబలి రాములు పై మతోన్మాద వ్యక్తులు కావాలని చేసిన దాడిని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తూ భోజన విరామ సమయంలో జడ్పిహెచ్ఎస్ కంకరబోడు మహబూబాబాద్ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని టి పి టి ఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ అధ్యక్షులు ఘనపురం బిక్షపతి మాట్లాడుతూ 2024 డిసెంబర్ 21 న పాఠశాలలో ఓ అబ్బాయిని లెక్కలు అడిగితే సరైన సమాధానం చెప్పనందుకు పక్కకు నిలబెట్టినందుకు అయ్యప్పమాల వేసుకున్న స్టూడెంట్ ను కాలితో తన్నాడనే తప్పుడు వార్తను సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి వైరల్ చేసి ఒక ప్లాన్ ప్రకారం కొంతమంది స్వాములను వెంటేసుకుని పాఠశాలకు వచ్చి నానా హంగామా సృష్టించి ఆ ప్రధానోపాధ్యాయున్ని బెదిరించి బేషరతుగా మాలవేసుకున్న స్టూడెంట్ తో పాటు ఇతర స్వాముల కాళ్లు మొక్కాలని లేకుంటే సమస్య వేరేలా అవుతుందని అందరి స్వాముల కాళ్ళు మొక్కించడాన్ని అమానవీయచర్యగా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, పాఠశాలలో ఏమి జరిగిందో ఉపాధ్యాయులను,ఆ విద్యార్థి తల్లిదండ్రులను తెలుసుకోకుండా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ఒక దళిత ప్రధానోపాధ్యాయున్ని వేధించి భయపెట్టడం అనేది చట్టవ్యతిరేక చర్యగా భావిస్తున్నామనీ,ఇలాంటి చర్యల వల్ల పాఠశాలల్లో ఎక్కడ కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే అవకాశాలు లేకుండా పోతాయని,ఇట్టి సంఘటనకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారించి కఠిన చర్యలు తీసుకొని ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ కోడూరి శ్రీనివాస్ అకడమిక్ కమిటీ సభ్యులు తిరుమల బిక్షం,పాఠశాల ఉపాధ్యాయులు శేరి సోమయ్య,పి.రమ, వి.మాధవి, అనీస్ ఫాతిమా,ఎం ప్రసాద్,కె.శకుంతల, ఏ.తిరుమలయ్య,జి.వెంకటేశ్వర్లు ఆర్.సునీత, వై.ఉమాదేవి, కె.మల్లికార్జున్, జి.ప్రసాద్, ఎం.నాగరాజు, టి.నిర్మల, బి.విజయశ్రీ, పాల్గొన్నారు.

## 25 నుండి సంగారెడ్డిలో జరిగే సీపీఎం రాష్ట్ర 4వ,

# మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి




**వీపనగండ్ల జనవరి 21 నవభూమి-** సిపిఎం వీపనగండ్ల మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ మహనీయుల విగ్రహాల ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) 4 వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ భహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఏడవ గ్యారెంటీగా హామీ ఇచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్యం అమలులో బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఈ మహాసభలలో రైతులు మహిళలు కార్మికులు విద్యార్థి యువజనులు సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను,ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు రాష్ట్ర సమగ్రాబివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్,బీవీ రాఘవులు, విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు వీపనగండ్ల మండలం నుండి కూడా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, మండల కమిటీ సభ్యులు సిహెచ్ వెంకటయ్య,ఆశన్న, ఈశ్వర్, పార్టీ సీనియర్ నాయకులు బాలస్వామి, పార్టీ నాయకులు వెంకటేశు గౌడ్, శీను, రామకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్ పనులు త్వరగా పూర్తి చేయాలి

## దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి



**చేగుంట జనవరి 21 నవభూమి-** దుబ్బాక నియోజకవర్గంలోని పెండింగ్లో ఉన్న కెనాల్ పనులను త్వరగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులు త్వరగా పూర్తిచేసి కెనాల్ కాల్వ ద్వారా నీటిని రైతులకు అందజేయాలని కాంటాక్టతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.మిరుదొడ్డి కెనాల్ పనులు పూర్తయితే చేగుంట మండలానికి రైతులకు కెనాల్ ద్వారా త్వరగా నీటిని అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డి, రాజిరెడ్డి, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్యత కోసమే 'లైవ్'..!

## లైవ్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా భరత్ చౌహాన్ నియామకం

## లంబాడి జాతి అభివృద్ధి కోసం పాటుపడతానని వెల్లడి, రాష్ట్ర బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు డా" రాజ్ కుమార్ జాదవ్‌కు కృతజ్ఞతలు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** లంబాడి ప్రజల జాతి ఐక్యమత్యం, అభివృద్ధి కోసమే లంబాడీల ఐక్యవేదిక (లైవ్) నిరంతరం కృషి చేస్తుందని నూతనంగా ఎన్నికైన లైవ్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి భరత్ చౌహాన్ అభిప్రాయపడ్డారు. సోమవారం తన అపాయింట్మెంట్ లెటర్ ను మీడియాకు విడుదల చేస్తూ మాట్లాడారు. ఇప్పటికీ అనేక ప్రాంతాలలో లంబాడి ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, జాతి ఉనికి కోసం, రాజకీయ హక్కుల కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. లైవ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ నాయకత్వంలో ప్రతి జిల్లాలో, ప్రతి మండలాల్లో, ప్రతి నియోజకవర్గాలలో లైవ్ విభాగాలు ఎన్నిక కావడం జరుగుతుందని, తన ఆధ్వర్యంలో కూడా లైవ్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనకి అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ తదితరులకు భరత్ చౌహాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తమ ఆధ్వర్యంలో లంబాడీ యువతను మేల్కొలిపి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# అయ్యప్ప మొబైల్ షాప్‌ను ప్రారంభించిన -పూస మదు

**రాయపర్తి జనవరి 20 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలో సన్నూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కోలా శ్రీకాంత్ నూతనంగా అయ్యప్ప మొబైల్ షాప్ ను ప్రారంభించగా, శ్రీకాంత్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన. రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఆశ్రఫ్ పాషా, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, యూత్ నాయకులు గూబ అశోక్,తదితరులు పాల్గొన్నారు



# గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

**రామగిరి-నవభూమి-** రామగుండం-3 ఏరియా, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ తో పాటు, నూతనంగా విధుల్లో చేరిన 18 మంది జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ (జె.యం.ఈ.టి)లకు గత 12 రోజుల పాటు స్థానిక ఎం.వి.టి.సి. నందు నిర్వహించిన శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకమని, కావున వారి బాధ్యతలను తెలుసుకొని విధులు నిర్వహించాలన్నారు. గనిలో వివిధ పని ప్రదేశాలను నిర్ణీత సమయాలలో తనిఖీ చేసి ప్రమాద అవకాశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అంతేకాకుండా సహచర ఉద్యోగులకు భద్రత పట్ల సరైన అవగాహన కల్పిస్తూ, భద్రత తో కూడిన విధులు నిర్వహించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి సూపర్ వైజర్లు కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణా తరగతులలో భాగంగా మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలు,



గనులలో భద్రతా పరికరాల వినియోగం, భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇంచార్జ్ మేనేజర్ ఎ.శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్ యం.వీరన్న, నాగెల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలు సేకరణ

- మాదారపు మమత చూపు సజీవం
- నేత్రదానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు



**రామగిరి-నవభూమి-** సెంటినరీ కాలనీ లో నివాసం ఉంటున్న (%జూ%2-977) మాదారపు కేశవరావు కమల పెద్ద కూతురు మమత (35)సోమవారం ఉదయం మృతి చెందడం జరిగింది. అనంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్స్ మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మరియు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి నేత్రదానంపై కుటుంబానికి అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు నేత్ర దానానికి ఒప్పుకోవడం జరిగింది. వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి లకు సమాచారం అందించగా వెంటనే కరీంనగర్ నుండి టెక్నీషియన్ గాజుల సతీష్ పంపించడం జరిగింది. వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యుల సహకారంతో నేత్రాలను సేకరించి హైదరాబాద్ లోని ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్ కి పంపించడం జరిగింది. ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన




మమత తల్లిదండ్రులు కేశవరావు కమల మరియు కుటుంబ సభ్యులకు, వారి బంధుమిత్రులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు సదాశయ ఫౌండేషన్ తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మృతురాలికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి, యాదవ్ , అల్లెంకి రామారావు, డైరెక్టర్ మధుకర్ రెడ్డి యాదవ్, సదాశయ ఫౌండేషన్ ఆర్గనైజేషన్ కొండ సమ్మయ్య, శ్రీకాంత్ రావు, గౌడ సత్యం, కొదటి రాము, రాజా శేఖర్ రెడ్డి, ప్రకాష్ రావు, భీం రావ్, సురేందర్ రావు, అంజలి రెడ్డి, పాపేశ్వర్ రావు, కపరబోయిన భాస్కర్, ఆనందం, పాషా, శ్రీనివాస్ రెడ్డి, సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- మాలల చైతన్య సమితి రాష్ట్ర
- వ్యవస్థాపక అధ్యక్షులు మూలే కేశవులు

**వీపనగండ్ల జనవరి 21నవభూమి-** వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామానికి చెందిన దళిత మాల. మూలె నరసింహా వయసు 65 సంవత్సరాలు తలపై రాయితో దాడి చేసి గాయపరిచిన నిందితులైన. తెలుగు ముదిరాజ్ బోడ అంజి . వెంకట్ రెడ్డి తండ్రి జోగి రెడ్డి . ముదిరాజ్ శివుడు. అలియాస్ మగధీర ల పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలె కేశవులు గారు గౌరవ డిఎస్పి గారిని మీడియా ద్వారా కోరుతున్నాము. ముగ్గురు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా దౌర్జన్యంగా దళితుని ఇంటికి వెళ్లి మూకుమ్మడి దాడి చేయడాన్ని త్రివురంగ ఖండిస్తున్నాం. వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామానికి చెందిన దళితుడైన మాల మూలె నరసింహకు .బోడ అంజి. ఒకరికి ఒకరు డబ్బులు ఇచ్చిపుచ్చుకున్నారు డబ్బులు అడగడానికి దళితుడైన మాల నరసింహ ఇంటి కాడికి ముగ్గురు వ్యక్తులు పోయి మేము నీకిచ్చే డబ్బులు ఇవ్వము కానీ మాకు ఇచ్చే డబ్బులు మాకు కచ్చితంగా ఇప్పుడే ఇవ్వాలి అని ఒత్తిడి చేస్తూ ఉద్దేశ పూర్వకంగా కులం పేరుతో దూషిస్తూ. పక్క ల నే ఉన్న రాయి తీసుకొని దళిత నరసింహ తలపై దాడి చేయగా తల పగలడంతో అధిక



రక్త ప్రసవం కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ హాస్పటల్ కి తరలించారు. దళితులను ఏదైనా సమస్య ఉంటే పెద్దమనుషుల సమక్షంలో కానీ పోలీసు అధికారులతో కానీ వారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలి కానీ వీళ్లు దళితులే కదా మేము ఏమి చేసినా చెల్లుబాటు అవుతుంది అని దళితుని ఇంటి పైకి వెళ్లి దౌర్జన్యంగా దాడి చేసిన వారిపైన చట్టరీత్య చర్యలు తీసుకొని వారి పైన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మాలల చైతన్య సమితి వనపర్తి జిల్లా డిఎస్పీ కి మీడియా ద్వారా కోరుతున్నాము ఒకవేళ రాజకీయ నాయకుల ఒత్తిడికి లోనై కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే మాలల చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం

## పనులను త్వరగా ప్రారంభించాలి: ఏపీపీ జి.యం



**రామగిరి-నవభూమి-** అడ్రియాల ప్రాజెక్ట్ గనిలో కాంట్రాక్టు పనులను త్వరగా ప్రారంభించాలని వెన్సర్ కంపెనీ ప్రతినిధులకు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం జీఎం కార్యాలయం నందు వెన్సర్ కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ గని లోని వివిధ పనులకు వెన్సర్ కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టు ప్రకారం ఏప్రిల్ లోపు పనులను చేపట్టాలని, అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, వెన్సర్ కంపెనీ ప్రతినిధులు కరుణాకర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లి నారాయణ గౌడ్‌ను సన్మానించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**రామగిరి-నవభూమి-** రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో అస్సాం సోల్ లో జరిగిన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్ లో జరిగిన కల్చర్ పోటీలో మూడవ బహుమతి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు తాళ్లపల్లి నారాయణ గౌడ్ ను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ఎల్లె రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ వనం రామచంద్ర రావు, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, రాజాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జికెఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి

# విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ








**మహబూబాబాద్ జనవరి 20, నవభూమి:** జనవరి 20 సోమవారంరోజు గార్ల మండలంలోని ముల్కనూర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో జి.కే.ఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ %ు% రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సహకారంతో పదవ తరగతి చదువుతున్న 13 మంది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ, నెల్లికుదురు మండలం రత్తిరాం తండా నివాసి అయిన గుగులోత్ జగన్ తన తల్లిదండ్రులు గుగులోత్ కౌసల్యా లక్ష్మణ్ పేర్ల మీద జి కె ఎల్ ఫౌండేషన్ స్థాపించి అమెరికాలో ఉండి ఇక్కడ విద్యార్థుల కోసం ఆలోచించి సహకారం అందించడం చాలా గొప్ప విషయమని, ఈ సహకారాన్ని అందిపుచ్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాల స్థాయిలో చదువుతున్న విద్యార్థులు పేదరికం వలన మౌలిక సదుపాయాలు లేక చదువులో వెనుక బడకుండా బాగా చదువుకొని అభివృద్ధి బాటలో ప్రయాణించి తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ అధ్యక్షులు రామసహాయం, కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, మేకల కృష్ణయ్యలు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని, పుస్తకాల పంపిణీ ద్వారా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మరింత మంది విద్యార్థులకు ఈ సహకారం అందించేందుకు రెండు సంస్థలు కలిసి పని చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి హెచ్. సుబ్బారావు, ఎస్. మంగయ్య, బి. వెంకన్న, మహ్మూద్ అలీ, కరణ్ సింగ్, యాకుబ్ అలీతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# మండల పరిధిలో బడి బయట ఉన్న పిల్లలని బడిలో చేర్పించాలి

- తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న
- మండల విద్యాధికారి నరసింహ





**వీపనగండ్ల జనవరి 21నవభూమి-** బడిబయట పిల్లల సర్వేలో భాగంగా సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో తూముకుంట లో బడి బయట పిల్లల ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నరసింహ చదువు యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను అవగాహన కల్పించి విద్యార్థులను పనిలో పెట్టుకోకుండా పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. అధేవిధంగా యే విద్యార్థి కుడా మద్యలో పాఠశాల మణివేయరాధని సూచించారు. ప్రభుత్వా పాటశాలలో వుచితంగా పత్యపుస్తకాలు, యేకరూపధుస్తులు, మద్యాహన భోజనం అంధిస్తరణి వీటిని వుపయోగించుకొని ప్రతి పిల్లవాడు పాటశాలలో చదవాలని సూచించారు. ఇ బడిబయట పిల్లల సర్వే ఇ నెల 10 నుండి 25 వరకు కొనసాగుతుంధని తేలియచేసారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు , ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ , సిఆర్పి వెంకటేష్ నాగరాజు పాల్గొనారు

# క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం

- బీఆర్ఎస్ పార్టీ యూత్ మీకు మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్





**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** గ్రామీణ క్రీడాకారులు ఎంతో ప్రతిభ కలిగి ఉంటారని అలాంటి క్రీడకారులను ప్రతి ఒక్కరు ఎకరా చేయాల్సిన అవసరం ఉందని రాజాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్ పేర్కొన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండల కేంద్రం లోని బీబీ నగర్ గ్రామపంచాయతీలో సంక్రాంతి పండుగ సందర్భంగా బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో విజయం సాధించిన బీబీనగర్ కింగ్స్ జట్టుకి 20000 రూపాయల ప్రైజ్ మనీ, రన్నర్ జట్టు సిఎస్ టీ కింగ్స్ జట్టు కి 10000 రూపాయల ప్రైజ్ మనీనీ విజయ్ రాథోడ్ స్పాన్సర్ చేసి ఇరు జట్లా కెప్టెన్ లకు అందించడం జరిగింది. అలాగే ట్రోఫీలను కూడా ఇవ్వడం జరిగింది. ఆటగాళ్లు ఏలాంటి గొడవలకు తావివ్వకుండా స్నేహభావంతో క్రికెట్ ఆడాలని సూచించారు. ఇప్పటివరకు ఐదు సీజన్లు ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగిందని, ఇకముందు కూడా ఆటగాళ్లను ప్రోత్సహించడానికి సహాయ సహకారాలు సంపూర్ణంగా అందిస్తానని మాటివ్వడం జరిగిందన్నారు. విజయ్ రాథోడ్ కు క్రీడాకారులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు